335)రామక్రియ

ప॥ నెట్టన శ్రీపతిమగనికి శరణు। దిట్టయై సర్వేశ్వరుడైన దేవునికి శరణు॥

చ॥ చెలగి జగత్తులకు జీవులకు బ్రాణమై। నెలవై వుండేయాతనికి శరణు।
తెలివై మఱిపై దేహాలలో సూత్రమై। వలనై రక్షించేయట్టివానికి శరణు॥

చ॥ చక్కగా వేదములకు సకలశాస్త్రములకు। నెక్కొని గుఱుతైనవానికి శరణు।
దిక్కుదెసయి స్వతంత్రుడయి తెరినఆదిమూలమై। అక్కజపుమహిమలయాతనికి శరణు॥

చ॥ యిరవుగ గరుణించి యిహపరాలొసగేటి। నిరతిశ్రీవేంకటేశునికి శరణు।
గురువై తల్లిదండ్రియై గుణము సుజ్ఞానము-। లెరవులేక యిచ్చేటియీాతనికి శరణు॥